విశాలాంధ్ర
విజయనగరం
సోమవారం 1, సెప్టెంబర్ 2025

అభివృద్ధికి అమడదూరంలో బానాది

- పేరుకుపోయిన అపారిశుధ్యం
- దుర్వాసన వెదజల్లుతున్న వీధి కాలువలు
- పట్టించుకోని పంచాయతీ పాలకులు, అధికారులు

విశాలాంధ్ర-వేపాడ: గ్రామాల్లో పారిశుధ్యం పనులపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాల్సిన అధికారులు మాటలకే పరిమితం తప్ప చేతల్లో కనిపించడం లేదని చెప్పక తప్పదు. మండలంలోని భానాది గ్రామంలో అపారిశుధ్యం విళయతాండవిస్తోంది. ఎక్కడబడితే చెత్త చెదారాలు పేరుకుపోయి వీధి కాలువలు సీసీ రోడ్లపై మురుగునీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో పాటు ఈగలు దోమలకు నిలయాలుగా మారి రోగాల బారినపడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఎస్సీ కాలనీకి అనుకొని రహదారిపై రోజుల తరబడి మురుగునీరు నిల్వ ఉండడంతో పాటు చెత్తాచెదారాలు కుళ్లి దుర్వాసన వెదజల్లుతుంది. అలాగే కాలనీ చుట్టూ పరిసరాలు చెత్త పేరుకుపోయి అడపాదడప కురుస్తున్న వర్షాలకు కుళ్ళు కంపు కొడుతుంది. దీంతో గ్రామస్తులు పలు అవస్థలు పడుతున్నామని ఎస్సీ కాలనీవాసులు వాపోతున్నారు. కాలనీకి ఆనుకొని చెరువు ఉండడంతో అదే చెరువుగట్టుపై సిసి రోడ్లు కూడా నిర్మించినా ఆరుబయటే పలువురు మలవిసర్జన చేస్తున్నారు. ఈ రెండు దుర్వాసల నడుమ కాలనీవాసులు భరించలేకపోతున్నామని వాపోతున్నారు. ఈ విషయంపై ఎన్నిసార్లు పంచాయితీ పాలకులకు అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకపోవడంతో ఆ దుర్వాసనలోనే జీవించాల్సి వస్తుందని గ్రామస్తులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ పాలకులు మండల అధికారులు స్పందించి పారిశుధ్య పనులు చేపట్టి రోగాల బారిన పడకుండా గ్రామస్తులను కాపాడాలని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ విస్తరణాధికారి రవికుమార్ ఫోన్లో కోరగా... బానాది గ్రామానికి సంబంధించి పంచాయతీ కార్యదర్శి బదిలీల్లో భాగంగా వెళ్లారని ఇంకా నూతనంగా పంచాయతీ కార్యదర్శిని నియమించలేదని, ఇన్చార్జి గ్రామ కార్యదర్శిని కూడా వేయకపోవడంతో అక్కడ పనులు కుంటుపడుతున్నాయని గ్రామ స్వచ్ఛభారత్ గ్రీన్ అంబాసిడర్లతో పనులు చేయిస్తానని ఈఓపిఆర్డి రవికుమార్ తెలిపారు.

తోటపల్లి కుడి కాలువ ద్వారా
సాగునీరందక రైతుల ఆందోళన



విశాలాంధ్ర-వంగర: తోటపల్లి పాత బ్యారేజ్బ్యారేజ్ కుడికాలువ ద్వారా ఆయకట్టు గ్రామాలు కొత్తవలస, కొట్టిశ, లక్ష్మీంపేట, ఎం.సీతారాంపురం, శివ్వాం, వంగర తదితర గ్రామాల భూములకు నీరు అందటం లేదని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నాడు కొత్తవలస రైతులు ప్రధాన కాల్వ వద్దకు వెళ్ళినరైతులు నీరు రాని కాల్వ ను స్థానిక విలేఖర్లకు చూపించారు. ఏదో ఇటీవల తుఫాన్ ప్రభావం వల్ల కురిసిన వర్షాలకు కొంతవరకూ ఉబాలు పూర్తి చేశామని, ప్రస్తుతం వర్షాలు నిలిచిపోవటంతో చాలా వరకూ పంటపొలా ల్లోదమ్ములు మొదలుకాలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై తోటపల్లి పాతబ్యారేజ్ కుడి కాల్వ ద్వారా నీరు విడుదల చేసి నెలలు గడుస్తున్నప్పటికీ వంగర మండలం నకు సంబంధించిన ఈ గ్రామాలకు సా గు నీరు అందించ టానికి తోటపల్లి ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవటం లేదని ఆయకట్టు రైతులమండి పడుతున్నారు.. మండలం సంబంధించి ఆయకట్టు గ్రామా లకు సాగునీరందకపోవటం ఆయకట్టు కట్టు రైతులు నీటికోసం ఎదురుచూస్తూ దిక్కుతోచనిస్థితిలో కొట్టు మిట్టాడు తున్నారు. తోటపల్లి పాత బ్యారేజ్ కుడికాలువ కింద వంగర మండలంలో సుమారుగా 3000 పైచిలుక పంట పొలాలకు సాగునీరు అందవలసి ఉంటుంది. నీరువిడుదల చేసి నెలలు గడుస్తున్నప్పటికీ కుడికాలు ద్వారా ఈ మండల కి సంబంధించిన వరకు కొన్ని గ్రామాల కు నీరు అందిందే తప్ప ఈ గ్రామాలకు నీరు అందకపోవడంతో రైతు నీటి కోసం ఎదురుచూస్తున్నా ఫలితం కనిపించటం లేదని సాగు రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. పాత తోటపల్లి పాత బ్యారేజ్ కుడి కాలువ ద్వారా మన్యం పార్వతీపురం జిల్లా గరుగుబిల్లి మండలం, వంగర మండలం సంబంధించి సాగు నీరుఅందించవలసిఉంది. ఈ రెండు మండలాలకు సంబం ధించి సమానంగా ఖరీఫ్ పంట పొలాలకు సాగునీరు అందించవలసినప్పటికీ అధికారులు పూర్తిగా పట్టించుకోక పోవడంతో రైతులు నీటి కోసం ప్రతీ ఏడాది వేచి చూడవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. నీరు కేవలం తోటపల్లి బ్యారేజ్ కానించి ఉన్నటువంటి ఈ కాల్వకు ముందు నన్ను టువంటి గరుగుబిల్లి మండలం వరకే సాగు పొలాలకు నీరు అందుతుండటం,ఈ మండలం శివారు మండలం కావటం వల్ల ప్రతీ సంవత్సరం ఇదే పరిస్థితి ఉన్నప్పటికీఅధికార యంత్రాంగం పట్టించుకోక పోవటంవల్లనే ఇలాం టి దుస్థితి లో ఈ మండల రైతాంగం సాగు నీటి కోసం ఎదురుచూడక తప్పటం లేదు. తోటపల్లి అధికారులు ఇప్పటి కైననూ స్పందించి వెంటనే సాగు నీరు అందించటానికి చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు

రాజాం ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారం
చైర్మన్ గురువాన పార్వతి, వైస్ చైర్మన్ లచ్చుభక్తుల ధనలక్ష్మి

విశాలాంధ్ర-రాజాం: రాజాం మార్కెట్ యార్డులో మార్కెట్ యార్డు చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవంలో మాజీ మంత్రి, రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ తో పాటు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. ముందుగా రాజాం శ్రీ పోలిపల్లి అమ్మవారి ఆలయంవద్ద మార్కెట్ కమిటీ నూతన పాలక మండలి చైర్మన్ ,వైస్ చైర్మన్ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన భారీ గజమాలతో ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ కి ,ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుకి ఘనస్వాగతం పలికారు.అక్కడి నుండి కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానుతో కలిసి,భారీ సంఖ్యలో ర్యాలీ గా మార్కెట్ యార్డు లో ఏర్పాటు చేసిన సభా వేదిక వద్దకు వెళ్లారు.వేల సంఖ్యలో పాల్గొన్న అభిమానులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే అభివాదం చేసారు.నూతన పాలక మండలి చైర్మన్ గురవాణ పార్వతి,వైస్ చైర్మన్ లచ్చుభుక్త ధనలక్ష్మి ,సభ్యులు మార్కెట్ యార్డు వద్ద ప్రమాణం చేసి, బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వైద్య సహాయానికి వరం సీఎం సహాయనిధి
ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-లక్కవరపుకోట: ఆర్థికస్థానత లేక అనారోగ్య కారణాలతో బాధపడుతున్న నిరుపేద లకు వరం లాంటిది ముఖ్యమంత్రి సహాయనిధి అని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గల స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో 15 మంది లబ్ధిదారులకు రూ. 11,45,299/లక్షల విలువచేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కేవలం అర్హత ఆధారంగా ముఖ్య మంత్రి సహాయ నిధులు అందిస్తున్నారని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో దాదాపు రూ. 2.50 కోట్లకు పైగా నిరుపేదలకు ముఖ్యమంత్రి నిధిని అందజేయడం జరిగింది అన్నారు.. చెక్కుల అందుకున్న లబ్ధిదారులు వైద్యసహాయానికి ముఖ్యమంత్రి సహాయనిధి వచ్చేలాగా కృషి చేసినందుకు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కేబీఏ రాంప్రసాద్,, దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, కొత్తవలస మాజీ జడ్పిటిసి కోళ్ల శ్రీను, పార్టీ నాయకులు నాగిరెడ్డి ముత్యాల నాయుడు, కర్రీ ఈశ్వరరావు, గొల్ల వెంకటరావు, లగుడు తిరుపతిరావు, గొంప దుర్గా ఉమేష్ పాల్గొన్నారు

రామవరం హైవే రోడ్డు పై ఘోర రోడ్డు ప్రమాదం
- ఆగి ఉన్న లారీలను ఢీకొట్టిన టిప్పర్ - క్లీనర్ వెంకటరమణ మృతి

విశాలాంధ్ర-గంట్యాడ: గంట్యాడ మండలం రామవరం హైవే రోడ్డుపై శనివారం అర్ధరాత్రి బొగ్గులోడుతో ఉన్న రెండు లారీలు రోడ్డు ప్రక్కన ఆగి అందులో ముందు ఉన్న లారీ కు టైరు పంచర్ కావడంతో టైరు మార్చే పనిలో లారీ డ్రైవర్లు క్లీనర్లు నిమగ్నమై ఉన్నారు ఇంతలో వెనుక నుంచి వచ్చిన టిప్పర్ ఒక లారీని బలంగా ఢీకొట్టడంతో ఆ లారీ రోడ్డు ఎడమ పక్కకు బోల్తా పడినది అంతటితో ఆగకుండా ముందు ఉన్న లారీ ను కూడా బలంగా ఢీకొనడంతో టిప్పర్ ముందు భాగము నుజ్జునుజై లారీ క్లీనర్ కోన వెంకటరమణ 43 సంవత్సరాలు సన్ ఆఫ్ లేట్ దేముడు అక్కడికక్కడే మృతిచెందాడు. అనకాపల్లి జిల్లా కే కోటపాడు గొల్లల పాలెం గ్రామానికి చెందిన వ్యక్తి. డ్రైవర్ లారీ క్యాబిన్లో ఇరుక్కుపోగా గంట్యాడ పోలీసులు అతనిని పైకి తీసి విజయనగరం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. క్లీనర్ వెంకటరమణ బావమరిది పల్లా శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గంట్యాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గోవా గవర్నర్‌ను కలిసిన అశోక్‌ను
కలిసిన చంద్రశేఖర్‌రావు

విశాలాంధ్ర-డెంకాడ: గోవా గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా విజయ నగరం వస్తున్న పూసపాటి అశోక్ గజపతి రాజు కి విశాఖపట్నం ఎయిర్‌పోర్టు లో మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికిన నెల్లిమర్ల నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు. తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం జిల్లా రైల్వే సమస్యలు చర్చించాం
ఎంపీ కలిశెట్టి

విశాలాంధ్ర- విజయ నగరం ఫోర్ట్: ఒడిస్సా, భువనేశ్వర్ చంద్రశేఖర్ పూర్ లో జరిగిన ఈస్ట్ కోస్ట్ రైల్వే సమావేశంలో విజయనగరం జిల్లాకు సంబంధించిన రైల్వే సమస్యలపై చర్చించారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలియజేసారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ విజయనగరం జిల్లాకు సంబంధించిన పలు రకాల రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలు, రైల్వే ప్లాట్ఫారం అభివృద్ధి పనులు, రైల్వే ట్రాక్ నిర్మణాలు, స్టేషన్లో త్రాగునీరు పరిశుభ్రత,ఆహార పదార్థాలు,నాణ్యత విశ్రాంతి గదులు మెయింటినెన్స్, మరుగుదొడ్ల పరిశుభ్రత శానిటైజేషన్ తదితర విషయాలపై చర్చించారని తెలియజేశారు. విజయనగరం రైల్వే స్టేషన్ లో పలురకాల ముఖ్యమైన రైళ్ల ఆగుటకు ప్రతిపాదనలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ సమావేశంలో టీడీపీ పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు , టౌన్ పార్టీ అధ్యక్షులు ప్రసాధుల ప్రసాద్ , పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి ఆకిరి ప్రసాద్ ,గంట్యాడ మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సంతోష్ పాల్గొన్నారు.

కళావిహీనంగా ఆనందగజపతి కళాక్షేత్రం : భీశెట్టి
ఎమ్మెల్యే అదితి కి వినతినిచ్చిన పౌరవేదిక బృందం

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: విజయనగరం జిల్లాలో కళాకారులకు,కళాభిమానులకు అత్యంత ఇష్టమైన ఆనంద గజపతి కళాక్షేత్రం అత్యంత అవమానకర రీతిలో కళావిహీనంగా ఉందని ఎమ్మెల్యే గా పట్టించుకోని ఆ దునీకరించి అతి తక్కువ ఖరీదు తో ప్రదర్శనలకు అవకాశం ఇవ్వాలని విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు. ఆదివారం ఎమ్మెల్యే తో సమావేశమై నియోజకవర్గస్థాయిలో కీలకమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గురజాడ అప్పారావు ఇంటిని ఆధునీకరణ చెయ్యాలని,గురజాడ రచనలను డిజిటలైజేషన్ చెయ్యాలని, జిల్లా గ్రంథాలయంలో ఆవరణలో ఉన్న గురజాడ కళాభారతి ని కళా ప్రదర్శనలకు అనువుగా చేస్తూ, ప్రేక్షకులకు తగిన సౌకర్యాలు కల్పించాలని,విజయనగరం జిల్లా ప్రభుత్వ జిజీహెచ్ లోని ఓపి ని ఇక్కడే ఉంచి ఐపీ ని మెడికల్ కళాశాలకు తరలించాలని కోరామని, ఘోష ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు లేక గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పర్యవేక్షణ లోపం ఉందని నియోజకవర్గంలో విపరీతంగా బెల్టుషాపులు పెరిగిపోయాయని వాటిని అరికట్టాలని, నగరం లోకి ప్రవేశించే ప్రధాన రహదారి పై జంక్షన్ వద్ద ఒక ప్రధాన ద్వారం(ఆర్చి)ని నిర్మించాలని,నగరంలో విచ్చలవిడిగా పందులు,కుక్కలు స్వైర విహారం చేస్తున్నా యని వాటిని అరికట్టి అమ్మవారి పండుగ నాటికి నగరాన్ని అందంగా తయారు చెయ్యాలని ఎమ్మెల్యే ని కోరామని భీశెట్టి తెలిపారు, ఎమ్మెల్యే ని కలిసినవారిలో తాత్రాజు రాజారావు,జాగరపు ఈశ్వరప్రసాద్,తుమ్మగంటి రామ్మోహన్ రావు తదితరులు ఉన్నారు.

కోలాటం మహిళలకు చీరలు పంపిణీ
ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని బొద్దాం శివారు కొత్త బొద్దాం గ్రామంలో గల మహిళ కొలాటం బృందానికి శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి చేతుల మీదుగా ఆదివారం చీరలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే లలిత కుమారి 2024 ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్త బొద్దాం గ్రామానికి చెందిన రాధాకృష్ణ మహిళ కొలాటం బృందానికి ఏకరూప దస్తులైన చీరలు ఇస్తానని ఎమ్మెల్యే లలిత కుమారి హామీ ఇచ్చారు.అందులో భాగంగా ఆదివారం కొత్త బొద్దాం గ్రామానికి చీరల పంపిణీ విషయమై ఎమ్మెల్యే రావడంతో గ్రామానికి విచ్చేసిన కోళ్ళ లలిత కుమారికి మహిళలు హారతులతో స్వాగతం పలికారు.అనంతరం వారందరికీ ఆమె చేతులు మీదుగా చీరలు పంపిణీ చేయడంతో మహిళలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో గల సమస్యలను ఎమ్మెల్యే లలిత కుమారికి విన్నవించుకోగా సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణ మూర్తి, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు జనపురెడ్డి శ్రీను,కోట్ని బంగారు నాయుడు, మంగు నాయుడు, అక్కిరెడ్డి వెంకటరమణ, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ వైఫల్యాలు మోసపూరిత విధానాలపై ప్రజలు ఆలోచన చేయాలి
ఎంపీపీ హైమావతి

విశాలాంధ్ర-గంట్యాడ : గంట్యాడ మండలం రామవరం గ్రామంలో ఆదివారం వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పీరు బండి జైహింద్ కుమార్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గజపతినగరం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య సూచనల మేరకు ఈ కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని జైహింద్ కుమార్ అన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ పీరు బండి హైమావతి జడ్పిటిసి సభ్యులు వర్రీ నరసింహమూర్తి, ఏఎంసీ మాజీ చైర్మన్ వేమలి మ్నుత్యాల నాయుడు మాజీహాజరైనారు మండల పరిధిలోని వైఎస్ఆర్ సి పీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. వైయస్ఆర్ సీపీ నాయకులు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం వైఫల్యాల గురించి వివరించారు. సూపర్ సిక్స్ పథకాలు అంటూ చెప్పిన చంద్రబాబు నాయుడు వాటిని సక్రమంగా అమలు చేయకుండా ప్రజలను మోసగించారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో ఇచ్చిన నవరత్నాల హామీ అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనని కొనియాడారు. కూటమి ప్రభుత్వ మోసపూరిత విధానాలపై ప్రజలందరూ ఆలోచించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. కూటమి ప్రభుత్వ ము వచ్చి 15 నెలలో అవుతున్న కొత్త పెన్షన్లు ఇవ్వకపోగా వైసీపీ ప్రభుత్వము వికలాంగులకు ఇచ్చిన పెన్షన్లను తీసివేయడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ మండల పార్టీఅధ్యక్షుడు జే అప్పారావు, మండల పరిధిలోని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గ్రామపంచాయతీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఎఫ్‌సిడెన్స్ ఆద్వర్యంలో 5కె రన్ విజయవంతం

విశాలాంధ్ర-విజయనగరం : పట్టణంలోని కంటోన్మెంట్‌కు చెందిన ఎఫ్‌సిడెన్ సంస్థ ఆద్వర్యంలో ఆదివారం ఉదయం 5కె రన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఉదయం 5.30గంటలకు ప్రారంభించిన ఈరన్ కు యువకుల తోపాటు అన్ని వయసుల వారు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ5కె రన్‌లో పురుషులు, మహిళల విభాగాలను ఏర్పాటుచేసి విజేతలకు బహుమతులను అందజేసారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా ప్రముఖటీడీపీనేత అనురాధబేగంను,రాష్ట్ర హెూటల్ అసోషియేషన్ అధ్యక్షుడు జి. శ్రీనివాసరావులు హాజరై విజేతలకు బహుమతులను అందజేసారు. ఈసందర్భంగా ఎఫ్‌సిడెన్స్ నిర్వాహకులు, సిఇవో బి. రమ్య మాట్లాడుతూ 108 రోజులపాటు వివిద రకాల కార్యక్రమాలను నిర్వహిస్తామని, అందులో భాగంగా మొదటిగా 5కె రన్ నిర్వహించామన్నారు. ఈకార్యక్రమానికి హెల్త్ పార్టనర్‌గా క్వీన్స్ ఎన్ఆర్ఐ, ఈవెంట్ పార్టనర్‌గా చేతన్ గ్యాస్ట్రో హాస్పిటల్ సహకారం అందించారన్నారు. 5కె రన్‌లో పాల్గొన్న వారికి ఎఫ్‌సి డెన్స్ సంస్థ భోజన కూపన్లను అందజేసిందన్నారు. అలాగే కార్యక్రమంలో ప్రముఖ ఇన్‌స్టాగ్రాం ఇన్‌ఫ్లూన్సర్ హారిక పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అందరికీ దన్యవాదాలు తెలిపారు.

మిస్సింగ్ కేసు నమోదు

విశాలాంధ్ర-లక్కవరపుకోట: మండలంలోని గేదెలవాని పాలెం పంచాయితీ శివారు వేచలపు వానిపాలెం గ్రామానికి చెందిన వేచలపు మౌనక 24 సంవత్సరాలు ఈనెల 29 నుంచి కనిపించడం లేదని తండ్రి ఈశ్వరరావు ఫిర్యాదు చేసినట్లు ఏ ఎస్ ఐ టి శ్రీనివాసరావు ఆదివారం విలేకరులకు తెలిపారు. మౌనిక డిగ్రీ చదువుతూ ఇంటి వద్ద ఉంటుందని పరిసర ప్రాంతాల బంధువుల ఇళ్ల వద్ద వెతికిన ఫలితం లేదని తండ్రి ఫిర్యాదులో తెలిపారని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం శాఖా గ్రంథాలయంలో ఆదివారం చిన్నతనం నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని స్థానిక గ్రంథాలయం అధికారి సి.హెచ్ కృష్ణమూర్తి తెలిపారు. చదవడం మాకిష్టం అని కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. విద్యార్థులచే సుభాస్ చంద్రబోస్, ప్రహ్లాదుడు, గౌతమ బుద్ధుడు, అరేబియన్ నైట్స్ కథలు, దగ్గరుండి మరీ చదివించారు. చిల్డ్రన్ క్లబ్ లో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులను
అందజేసిన ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి: నియోజకవర్గంలో కొందరు పౌరుల ఆరోగ్యసమస్యలు మరియు వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసి, సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) ఆదివారం బొబ్బిలి కోటలో లబ్దిదారులకు అందజేశారు. బొబ్బిలి మండలం, పణుకువలస గ్రామానికి చెందిన అమరాపు సత్యవతి(క్యాన్సర్ పేషెంట్) కి 59 వేల,150 రూపాయలు, ?బొబ్బిలి మండలం, పక్కి గ్రామానికి చెందిన చిట్టి రూపావతి (లేటు చిట్టి ధనుంజయ నాయుడు) కి ఒక లక్ష 227 రూపాయలు చెక్కులను అందజేశారు.

ఎరువులను వెంటనే పిఎసిఎస్‌లకు సరఫరా చేయాలి
పిఎసిఎస్ ఉద్యోగుల సంఘం
గౌరవాధ్యక్షుడు కామేశ్వరరావు డిమాండ్



విశాలాంధ్ర-విజయనగరరా: రైతులకు ప్రతీ ఏటా పిఎసిఎస్‌ల నుంచి నేరుగా ఎరువులు అందజేసే వారని, కానీ ఈఏడాది ఎరువులను పిఎసిఎస్‌లకు ఇవ్వకపోవడంతో రైతులుకు ఎరువులు అందక తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని పిఎసిఎస్ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షుడు పి.కామేశ్వరరావు అన్నారు. ప్రస్తుతం ఎరువులు కోసం ముఖ్యంగా యూరియా కోసం రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. రైతులకు సకాలంలో ఎరువులు అందించకపోతే అంతకన్నా దారుణం మరొకటి ఉండదని అన్నారు. వెంటనే ప్రభుత్వం చర్యలు చేపట్టి ఎరువులును పిఎసిఎస్‌లకు సరఫరా చేయాలని డిమాండ్ చేసారు. సొసైటీలవలన రైతులకు అత్యంత సులభంగా ఎరువుల

భీమసింగి వంతెనపై అధికారుల నిర్లక్ష్యం..!
ప్రమాదాలు జరుగుతున్న మరమ్మత్తులు లేని వైనం

విశాలాంధ్ర-జామి: నిత్యం వేలాది వాహనాలు.. వేలాదిమంది ప్రయాణీకులు రాకపోకలు సాగించే విజయనగరం వయా భీమసింగి అనకాపల్లి రహదారిలో భీమసింగి వంతెన వద్ద రహదారి ప్రమాదకరంగా మారింది. ఎంతలా అంటే ఆదమరిస్తే ప్రాణాలు పోయే విదంగా పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయి. రహదారి మధ్యలో ప్రమాదాన్ని సూచిస్తూ ట్రాఫిక్ బోర్డును ఏర్పాటు చేసినా రాత్రి సమయాలలో వాహనదారులు నిత్యం ప్రమాదాల భారిన పడుతున్నారు. ఇటీవల జామికి చెందిన ఓవ్యక్తి మోటార్‌సైకిల్‌పై వస్తూ గోతిలో పడిపోవడంతో కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే కొత్తవలస మండలానికి చెందిన ఓదంపతులు వాహనం అదుపుతప్పి పడిపోవడంతో ఇద్దరికీ తీవ్ర గాయా లయ్యాఇ. ఇలా చాలామంది ప్రమాదాల భారిన పడుతున్నారు. ఇంతలా జరుగు తున్నా ఆర్అండ్‌బి అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదో అని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ రహదారి నిర్మాణం అనంతరం సంభందిత కాంట్రాక్టర్ పర్యవేక్షణ కొంతకాలం ఉంటుంది. కానీ ఈవంతెన నిర్మాణం అనంతరం కాంట్రాక్టర్ పత్తాలేదని స్థానికులు అంటున్నారు. ఏదిఏమైనా ప్రమాదాలు పెద్ద స్థాయిలో జరగకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంది. ఎప్పుడు ఈవంతెన రహదారికి మోక్షం కలిగిస్తారో చూడాలి మరి..

ఆకతాయిల భరతం పట్టేందుకు ప్రత్యేకంగా శక్తి టీమ్స్
జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లాలో మహిళలపై జరుగుతున్న దాడులు, ఆకతాయిల వేధింపులను నియంత్రించేందుకు, మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'శక్తి' యాప్ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు శక్తి టీమ్స్ ను ఏర్పాటు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - రాష్ట్రంలో మహిళలపట్ల ఎటువంటి దాడులు, అఘాయిత్యాలు, వేధింపులు లేకుండా చేసేందుకుగాను ప్రత్యేకంగా ప్రభుత్వ ఆదేశాలతో 'శక్తి టీమ్స్'ను జిల్లాలో ఏర్పాటు చేసామన్నారు. ఈ శక్తి టీమ్స్ జిల్లాలోని కళాశాలలు, ముఖ్య కూడళ్ళను మఫ్టీలో సందర్శించి, మహిళలను వేధించే ఆకతాయిలను గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో విజయనగరం, బొబ్బిలి, రాజాం పట్టణాలలో ఆరుగురు పోలీసు సిబ్బందితో ఐదు బృందాలుగా 30మందితో శక్తి టీమ్స్ ఏర్పాటు చేసామని, ఒక్కొక్క బృందానికి ఎస్ఐ నాయకత్వం వహిస్తున్నారన్నారు. ఈ బృందాలు మఫ్టీలో విధులు నిర్వహిస్తారని జిల్లా తెలిపారు. శక్తి ఎస్.ఓ.ఎస్.కాల్స్ వచ్చిన వెంటనే శక్తి బృందాలు అప్రమత్తమై సకాలంలో సంఘటనా స్థలంకు చేరుకొని సమస్యలను చట్టబద్ధంగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.మహిళలకు రక్షణగా ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి మొబైల్ యాప్ పట్ల ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కల్పించడంతోపాటు, మహిళల మొబైల్స్ ఫోన్లలో శక్తి (ఎస్.ఓ.ఎస్) యాప్ను నిక్షిప్తం చేయడం, రిజిస్ట్రేషను చేయిస్తున్నామన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ ఏవిధంగా పని చేస్తుందన్న విషయాన్ని మహిళలకు వివరిస్తున్నామన్నారు. ఈ బృందాల పని తీరును అదనపు ఎస్పీ పి.సౌమ్యలత ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, దిశా నిర్దేశం చేస్తున్నారన్నారు. ఈ బృందాలు స్కూల్స్, కళాశాలలను సందర్శించి విద్యార్థినులు, ఉపాధ్యాయులతో శక్తి వారియర్స్ కొన్ని బృందాలను నియమిస్తున్నామన్నారు. ఈ బృందాల్లో యాక్టివ్గా ఉండే విద్యార్థినులను లీడ్ వారియర్ గా నియమిస్తున్నా మన్నారు. అంతేకాకుండా, విద్యార్థినుల్లో ఆత్మస్థైర్యం, విశ్వాసం పెంపొందించి, ఆపద సమయంలో తమను తాము రక్షించు కొనేందుకు సెల్ఫ్ డిఫెన్సు టెక్నిక్స్ ను కూడా కళాశాలలు, పాఠశాలలో నేర్పిస్తున్నామన్నారు. ఇందుకుగాను ప్రత్యేకంగా మహిళా ట్రైనర్ను నియమించి, పిఈటిలకు కొన్ని మెళుకువలను నేర్పించి, వారి సహకారంతో విద్యార్థినులు చైతన్యపరుస్తున్నట్లుగా తెలిపారు.

వాలీబాల్ కోర్టు ప్రారంభించిన ఎంపీపీ

విశాలాంధ్ర - గంట్యాడ: గంట్యాడ మండలం రామవరం గ్రామంలో యువత కోసం వాలీబాల్ కోర్టును ఎంపీపీ పీరుబండ హైమావతి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన కోర్టు యువత వినియోగించుకునే విధంగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి అన్ని సమయాలలో ఆదుకునే విధంగా లైటింగ్ సౌకర్యం కూడా కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు వర్రీ నరసింహమూర్తి, జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ పీరు బండి జైహింద్ కుమార్, గజపతినగరం ఏఎంసీ మాజీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు జె.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

స్థలం ఉంది... పట్టాలు ఉన్నాయి.. కానీ..!

- ఇళ్ళ స్థలాల లబ్ధిదారులకు సినిమా చూపించిన రెవెన్యూ
- 206 మందికి లేఅవుట్ వేసి స్థలాలు అప్పగించని వైనం
- గత పాలనలో మంజూరైన పట్టాలపై నీలి నీడలు

చిల్లపాలెం వద్ద ఏర్పాటు చేసిన లేఅవుట్

విశాలాంధ్ర - జామి: గత వైసీపీ పాలనలో ప్రతీ ఒక్కరికి ఇంటి స్థలాలు ఉండాలనే లక్ష్యంతో నవరత్నాలు- పేదలు అందరికీ ఇల్లు పథకంలో భాగంగా ప్రతీ గ్రామంలోనూ జగనన్న కాలనీలను ఏర్పాటు చేసారు. కానీ గ్రామాలలో ప్రభుత్వ స్థలాలు లేని వారికి మండలంలోని భీమసింగి పంచాయతీ పరిధిలోని చిల్లపాలెం కొండపై సర్వే నెం.330లో 4.60 ఎకరాలలో మొత్తం 206మంది లబ్దిదారులకు భారీ లేఅవుట్‌ను ఏర్పాటు చేసారు. అక్కడ అర్హులను గుర్తించి వారికి స్థలాలను ఇచ్చేలా ఏర్పాట్లు సైతం చేసారు. అందుకు తగ్గట్టుగా కొండను విశాఖ-రాయపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే వారికి మట్టి త్రవ్వకాలు నిమిత్తం లీజు ఇవ్వడంతో సదరు కాంట్రాక్టర్ పూర్తిగా కొండను చదును చేసి మట్టిని తరలించుకుపోయారు. అనంతరం అన్ని గ్రామాల నుంచి లబ్దిదారుల ఎంపిక సైతం జరిగిపోయింది, అలాగే నాటి ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ఫోటోలతో పట్టాలు కూడా రెవెన్యూ కార్యాలయానికి చేరుకున్నాయి. కానీ ఎందుకో రెవెన్యూ అధికారులు ఆలస్యం చేసారు. దీంతో ఎన్నికల కోడ్ అమలు కావడంతోపాటు కొత్తగా కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో ఈలేఅవుట్ విషయం మరుగున పడిపోయింది.

కనీస దృష్టిసారించని కూటమి సర్కార్

206 మందికి గూడు కల్పించే ఈఅంశంపై స్థానిక కూటమి పెద్దలు, స్థానిక గజపతినగరం ఎమ్మెల్యేగా ఉన్న రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సైతం దృష్టి సారించకపోవడంతో లబ్దిదారులు ఆవేదన చెందుతున్నారు. లేఅవుట్‌లో లబ్ధిదారులలో ఎక్కువ మంది వైసీపీ వారే ఉన్నారనే అభియోగాన్ని టీడీపీ నేతలు చెబుతున్నారు. కానీ అందరినీ సమాన దృష్టితో చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ఇప్పటికీ అనేకమంది అద్దె ఇళ్ళల్లో నెలవారీ అద్దెలు చెల్లించలేక తీవ్ర మనోవేదనతో జీవిస్తున్నారు.

రెవెన్యూ తయారు చేసిన లేఅవుట్ ప్లాన్

మరిచిపోయిన రెవెన్యూ అధికారులు

వాస్తవానికి లబ్దిదారుల ఎంపికతోపాటు స్థలాలను అప్పగించే బాధ్యత పూర్తిగా రెవెన్యూ అధికారులే చూస్తారు. గతంలో ఆన్‌లైన్‌లో వచ్చిన ధరఖాస్తులను నాడు ఉన్న రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి లబ్దిదారుల జాబితాను తయారు చేసారు. లేఅవుట్ వేసిన అనంతరం నలుగురు తహశీల్దార్‌లు మారడం జరిగింది. కానీ లబ్దిదారులకు పట్టాలను, స్థలాలను అప్పగించడం జరుగలేదు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి లబ్దిదారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

జేకె గుమ్మడలో లడ్డూ వేలం

విశాలాంధ్ర-వంగర : మండలంలో జెకె గుమ్మడ గ్రామంలో గణపతి లడ్డూ ప్రసాదం వేలంపాటను నిర్వహించారు. రూ.32 వేలకు ఆగ్రామానికి చెందిన కొల్లి తిరుపతి దక్కించుకున్నారు. సాయంకాలం ఆ గ్రామంలో లడ్డూ ప్రసాదం వేలంపాటను మొదలు పెట్టారు. పలువురు లడ్డూ ప్రసాదం వేలంపాట పాల్గొన్నప్పటికీ చివరకు అత్యధికంగా రూ.32 వేలకు పాట పాడిన ఈ కొల్లి తిరుపతి ప్రసాదం వేలంపాటను దక్కించుకున్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర - గరివిడి: మండలంలో కాపు శంభం ఉన్నత పాఠశాలలో విద్య పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు తిరిగి ఒక చోట సమావేశమయ్యారు. కాపు శంబంజిల్లా పరిషత్ హైస్కూల్లో 2014-215 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం 'పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక'ను కాపు శంభం మామిడి తోటలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ 10వ తరగతి విద్యార్థులందరూ పాల్గొన్నారు.

కొత్త వీధిలో అన్నసమారాధన

విశాలాంధ్ర-మెంటాడ : శివాజీ సేన జి.టి.పేట బాయ్స్ ఆధ్వర్యంలో జి.టి.పేట గ్రామం కొత్త వీధిలో శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక చవితి పండుగ సందర్భంగా ఆదివారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు బారీ ఎత్తున వచ్చి సుమారు రెండు వేల మంది భక్తులు ఈ మహోత్సవంలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. శివాజీ సేన సభ్యులు వినాయక చవితి సందర్భంగా ప్రజలకు భక్తి, భవనం నింపేలా పండుగ వేడుకలు నిర్వహించడంతో గ్రామమంతా ఆనందోత్సాహాలతో కళకళలాడింది.

అధిక ధరలకు ఎరువులు అమ్మితే చర్యలు

విశాలాంధ్ర-వేపాడ : ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ రేటుకు మించి అధిక ధరలకు ఎరువులు అమ్మితే చర్యలు తప్పవని విజిలెన్స్ సిఐ బి.సింహాచలం అన్నారు. మండలంలోని బొద్దాం గ్రామంలో గల శ్రీదేవి ట్రేడర్ ఎరువుల దుకాణాన్ని ఆదివారం తనిఖీ చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ అధికారులతో కలిసి విజిలెన్స్ బృందం జిల్లాలో గల ఎరువుల దుకాణాలను తనిఖీలు చేయాల్సి ఉండగా అందులో భాగంగా బొద్దాంలో గల శ్రీదేవి ట్రేడర్ దుకాణాన్ని పరిశీలించారు.అలాగే రికార్డులు అమ్మకాలు సక్రమంగా ఉండడం గమనించి రైతుల యొక్క పంట విస్తీర్ణం ప్రకారం ఎరువులు అమ్మాలని దుకాణదారులకు సూచించారు. అలాగే ఎంఆర్పి రేటుకి మించి అమ్మ రాదని హెచ్చరించారు.అనంతరం కొండ గంగూపూడిలో గల రైతు సేవా కేంద్రంలో డిఏపి ఎంత స్టాకు ఉందని రిజిస్టర్ తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి ఏం. స్వాతి కుమారి. విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్ ఏ.కామేశ్వరరావు,సిబ్బంది పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర - మెంటాడ: శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో మెంటాడ మండలం కొండపర్తి సహా పది గిరిజన గ్రామాల్లో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించారు. వందలాది గిరిజన ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం క్యాంపుకు వచ్చిన గిరిజన ప్రజలందరికీ అన్నదానం కూడా నిర్వహించారు. సేవా కార్యక్రమంలో భాగంగా తాడ్డి అప్పారావు - ఉమాదేవి దంపతులు దాదాపు 350 కుటుంబాలకు బట్టలు పంపిణీ చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కన్వీనర్ నారాయణరావు, తాడ్డి పైడిపునాయుడు, మనోహర్ తదితర సత్యసాయి బాబా భక్తులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామస్థులు ఈ సేవా కార్యక్రమాన్ని హృదయ పూర్వకంగా అభినందిస్తూ, సత్యసాయి సేవా సమితి నిరంతరం ఇలాగే సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.

పవన్ కళ్యాణ్‌కి జిల్లా పౌరవేదిక అభినందనలు: భీశెట్టి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జెనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ శనివారం విశాఖపట్నంలో జరిగిన బహిరంగ సభలో మహాకవి గురజాడ అప్పారావు గృహాన్ని ఆధునీకరించడానికి ప్రభుత్వం తరపున తమ వంతు కృషి చేస్తామని ప్రకటించడాన్ని జిల్లా పౌర వేదిక నుండి అభినందిస్తున్నామని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. ఆదివారం గురజాడ గృహంలో విలేకరులతో మాట్లాడుతూ ఆగస్టు 11 న ఒక తాగుబోతు గురజాడ ఇంటిలో చొరబడి హల్‌చల్ చేసినప్పటి నుండి జిల్లా పౌర వేదిక నుండి గురజాడ గృహాన్ని ఆధునీకరణ చెయ్యాలని, గురజాడ సాహిత్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ లైజ్ చెయ్యాలని కోరుతూ అనేక కార్యక్రమాలు చేస్తూనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి చేరేలా పోస్టు కార్డు ఉద్యమాన్ని నిర్వహించామని భీశెట్టి తెలిపారు. విషయాన్ని తెలుసుకుని పవన్ స్పందించడం సంతోషం కలిగించిందన్నారు. గురజాడ అప్పారావు ఇంటిలో విధులు నిర్వహిస్తున్న గురజాడ ముని మనవడు గురజాడ వెంకటేశ్వర ప్రసాద్‌కి సాంస్కృతిక శాఖ నుండి గడచిన 5 నెలలుగా జీతం విడుదల చెయ్యలేదని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెంటనే నిధులు విడుదల చేసేలా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవాలని భీశెట్టి కోరారు. ఈ సమావేశంలో జిల్లా పౌర వేదిక కార్యనిర్వాహక అధ్యక్షుడు విడకల ప్రభాకరరావు, సహాయ కార్యదర్శి తాడేపల్లి నాగేశ్వరరావు, గురజాడ ఇందిరా, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బూర్లే నరేష్ కుమార్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మెరకముడిదాం: చీపురుపల్లిలో బి.నరేష్ కుమార్ నివాసంలో ఆదివారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెరకముడిదాం మండలం వైయస్సార్ పార్టీ అధ్యక్షులు కోట్ల వెంకట్రావు వైయస్సార్ కార్యకర్తల సమక్షంలో నరేష్ కుమార్ కేక్ కట్ చేశారు. అనంతరం నరేష్ కుమార్ కేక్‌ను తినిపించి బొకేలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్ఆర్సిపి నాయకులు కేకును పంచుకొని ఆనందంగా గడిపారు. మండల వైసిపి కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జనసేన సేవాదళ్, చిరంజీవి యువత ఆధ్వర్యంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా జనసేన సేవాదళ్, జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఐదో రోజైన ఆదివారం ఉదయం డాక్టర్స్ ప్లాజా, శ్రీనివాస నర్సింగ్ హోమ్ వారి సౌజన్యంతో బీపి, షుగర్ పరీక్షల వైద్య శిబిరాన్ని జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు (బాలు) 42వ డివిజన్, కామాక్షినగర్, అయ్యన్న పేట జంక్షన్ వద్దనున్న మున్సిపల్ కార్పొరేషన్ నడక మైదానంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జనసేన యువ నాయకులు, ఎ.ఎం.సి. వైస్ చైర్మన్ బొబ్బాది చంద్రునాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా 42వ డివిజన్ పరిధిలో అయ్యన్నపేట, కామాక్షినగర్ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు చాలావరకు బీపి, షుగర్ పరీక్ష శిబిరాన్ని వినియోగించుకున్నారన్నారు. సుమారు నూటాయేభైమంది సేవలు వినియోగించు కున్న ఈ శిబిరానికి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి బృందం సేవలందించారు. కార్యక్రమంలో శ్రీ సాయికృష్ణా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు తాడ్డి ఆదినారాయణ, క్లబ్ పెద్దలు యాగాటి నలమహారాజు, కోట్ల సత్యనారాయణ, కోట్ల ఈశ్వరరావు, జె.వి.ఎస్. ప్రసాద్, పి. అప్పలరాజు, పాత్రుడు, ఐ.అప్పలరాజు, పతివాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమా తిలకించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం పాత బొబ్బిలి టిబిఆర్ థియేటర్‌లో ప్రముఖ సినీ దర్శకుడు, నటుడు ఆర్.నారాయణమూర్తి నిర్మించి, నటించిన "యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమాను ప్రదర్శించబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన), సినీ నటుడు ఆర్.నారాయణమూర్తితో కలిసి సినిమా వీక్షించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం విమర్శించే అర్హత మీకు లేదు: బెల్లాన

విశాలాంధ్ర-చీపురుపల్లి: తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకులుగా, మంత్రిగా, చీపురుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులుగా పనిచేస్తున్న మీరు ఉత్తరాంధ్ర అభివృద్ధిపైన మాట్లాడే అర్హత మీది కాదని విజయనగరం జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధి అనే పదానికి అర్థం తెలియకుండా స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉత్తరాంధ్ర అభివృద్ధికి పాటుపడిన మంత్రి బొత్స సత్యనారాయణకు సవాలు విసరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపైన శాసనసభ్యులు కళా వెంకట్రావుకి సరైన అవగాహన లేక అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత విజయనగరం జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శాశ్వత నిర్మాణాలు చేపట్టిందన్నారు. ఉత్తరాంధ్ర కాపుల కోసం బీసీ నాయకుడుగా కళా వెంకట్రావు ఏం చేశారని ప్రశ్నించారు. వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి పరిపాలన ఉండగానే బీసీ లభివృద్ధి కోసం ప్రత్యేక చట్టాన్ని ఆయన రూపొందించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఇప్పిలి అనంతం, యువజన నాయకులు బెల్లాన వంశి, చిరంజీవి, స్థానిక ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

సైనికుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-బొబ్బిలి : మాజీ సైనిక సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మరడ రామినాయుడు ఆధ్వర్యంలో అధ్యక్షులు రేవళ్ళ కిరణ్ కుమార్ పర్యవేక్షణలో ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించి అందరి సహాయ సహకారాలతో విజయవంతమైనందుకుగాను సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాజీ సైనికుల భూ సమస్యలు, ఇళ్ల స్థలాల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, నూతనంగా రిటైర్ అయిన సైనికుల కోసం భూ కేటాయింపుల సమస్యల గురించి చర్చించి, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రెడ్డి రామకృష్ణ, కార్యదర్శి ఏ.గోవింద నాయుడు, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ఆర్ మోహన్ రావు, కోశాధికారి వి.ఎన్.శర్మ, తదితర మాజీ సైనికులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు రక్షణ కల్పించండి

విశాలాంధ్ర - బొబ్బిలి: కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం మోటార్ వాహనాల చట్టం తెచ్చి ఆటో కార్మికులకు తీవ్రంగా నష్టం చేస్తున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కూటమి ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సు పథకం ద్వారా ఆటో కార్మికులు బ్రతుకులు తీవ్ర దుర్భరంగా తయారైందని బేరాలు లేక ఫైనాన్స్ అప్పులు తీర్చలేక ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకర్రావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు బిటిఆర్.ఎల్లం నాయుడులు డిమాండ్ చేశారు. ఈ నెల 4వ తేదీ గురువారం బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి ప్రదర్శన నిర్వహించనున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ ఫిట్నెస్ బ్రేకు తదితర చలానాలు భారీగా పెంచి ఆటో కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్నారని అన్నారు.

రైతులకు న్యాయం చేయండి: ఎమ్మెల్యే కోండ్రుకు వినతి

విశాలాంధ్ర - రాజాం: రాజాం పురపాలక పరిధి డోలపేట భూముల్లో స్వాతంత్ర్యం రాకముందు నుంచి పూర్వీకులనుంచి ఉన్న తమ భూములను దేవాదాయ శాఖ అధికారులు ఖాళీ చేయాలని నోటీసులు ఇస్తూ ఆదేశాలు జారీ చేస్తున్నారని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ వద్ద రైతులు మొరపెట్టుకున్నారు. దీనికి సంబంధించి అనుభవంలో ఉన్న పాస్ పుస్తకాలు,ఆడంగల్, భూమి శిస్తు , డాక్యుమెంట్లు ఎమ్మెల్యే ముందు ఉంచారు.తమ భూములను దేవాదాయ శాఖ అధికారులు కబ్జా చేశారని ఎమ్మెల్యే వద్ద మొరపెట్టుకున్నారు.దశాబ్దాల పాటు దేవాదాయ శాఖ వద్ద రికార్డులు లేవని డోల వెంకట రమణ, గేదె రాములు ఎమ్మెల్యేకు తెలిపారు.దేవాదాయ శాఖ కు సంబంధించి కనీసం ఒక్క కాగితం లేదన్నారు.రెవెన్యూ అధికారులు చేసిన తప్పు తమ మెడకు చుట్టుకుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ భూములపై దేవాదాయ శాఖ అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ నోటీసులు ఇస్తున్నారన్నారు.దీనిపై 1500 వందల మంది కుటుంబాలు దీనిపై ఆధారపడి ఉన్నామని ఎమ్మెల్యేకు తెలిపారు.దీనిపై సీఎం చంద్రబాబు దృష్టిలో పెట్టి తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే ను కోరారు.ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వారి యొక్క వినతిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డోల రామిచంద్రినాయుడు,బంకి తమ్మినాయుడు,గేదెల రవి, గడె గౌరి నాయుడు,గులివిందల ఆదినారాయణ, గేదెల రామకృష్ణ, పాలవలస ఆదినాయుడు, పాలవలస సీతం నాయుడు, బెవర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ ఆదిభట్ల 161వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్: పంచముఖి పరమేశ్వరలయ బ్రహ్మ, హరికథా పితామహులు శ్రీ ఆదిభట్ల నారాయణదాసు 161వ జయంతి ఆదిభట్ల ఫౌండేషన్ ఆనంద నారాయణ దాసు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. భాగవతార్ కట్టా జేజి నారాయణ హరికథ గానామృతం అందర్నీ ఆకట్టుకుంది. అనంతరం కథా స్రవంతి నిర్వాహకులు పప్పు వెంకట భోగారావుని, భాగవతార్, జేజి నారాయణని సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పివి పద్మనాభం ఉప ఖజానా అధికారి, అతిథిగా నాలుగేసుల రాజు, న్యాయవాది, బ్రహ్మానంద శాస్త్రి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద నారాయణ దాసు, మంజూష, మండపాక రవి, బిజెపి రాష్ట్ర సభ్యులు శివ ప్రసాద రెడ్డి, ఉపాధ్యక్షులు రాజ్యలక్ష్మి, శ్రీకాంత్ కళాభిమానులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ మెంబర్ సాయికి సన్మానం

విశాలాంధ్ర - రాజాం: రాజాంకు చెందిన మానవతా స్వచ్ఛంద సంస్థ మెంబర్లు సామాజికవేత్త, పారిశ్రామికవేత్త కొత్తా సాయి ప్రశాంత్‌ను స్వర్ణాంధ్ర పి4 2047 ఫౌండేషన్‌కి మెంబర్‌గా రాజాం నియోజకవర్గం నుండి నామినేట్ అయినందుకు, అలాగే మానవతా స్వచ్ఛంద సంస్థ మెంబర్, ప్రముఖ విద్యాసంస్థల అధినేత గట్టి పాపారావు రాజాం రోటరీ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైనందుకు మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులందరూ కలిసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాజాం మానవత సభ్యులందరూ పాల్గొన్నారు.

తాడేలను వరించిన కళా రత్న అవార్డు

విశాలాంధ్ర - మెరకముడిదాం: మండలంలోని బైరిపురం గ్రామానికి చెందిన తాడేల శంకర్రావుకు విశాఖపట్నంకి చెందిన ప్రతిభ క్రీడ సాంస్కృతిక సంస్థ 25వ వార్షికోత్సవం సందర్భంగా విశాఖపట్నంలోని ఆదివారం ఆ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి ప్రతిభ అదవి రాజు ఆధ్వర్యంలో ప్రతిభ గాన కళా రత్న అవార్డు ప్రధానం చేశారు. బైరిపురం గ్రామానికి చెందిన కవాలిదాస్ తాడేల శంకర్రావు భజన గాయకులుగా అందరికీ సుపరిచితులే కాకుండా ప్రసిద్ధిగాంచిన విషయం విదితమే. దీనుడు గుర్తించిన ప్రతిభ సంస్థ ఈ అవార్డును శంకర్రావు కి ప్రధానం చేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ అవార్డు అందుకోవడం పట్ల ఒక బైరిపురం గ్రామస్తులే కాకుండా పరిసర గ్రామాల కళాకారులు తాడేల శంకర్రావుని అభినందించారు.

ఆదిభట్ల నారాయణదాసు జయంతి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ, పరిధిలోగల నారాయణ పబ్లిక్ స్కూల్లో 161వ ఆదిభట్ల నారాయణదాసు జయంతోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ముందుగా పాఠశాల కరస్పాండెంట్ మొయిద నారాయణరావు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్.బి.రామనాయుడు ఆదిభట నారాయణదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా "హరికథా కళాకారుడైన ఆర్.జి. రామనాయుడును పాఠశాల కరస్పాండెంట్ మొయిద నారాయణరావు పాఠశాల సిబ్బంది " శాలువా"తో సన్మానించి "భగవద్గీత" పుస్తకాన్ని బహుకరించారు. పాఠశాల కరస్పాండెంట్ మొయిద నారాయణరావు మాట్లాడుతూ ఆదిభట్ల నారాయణదాసు హరికథా కళాకారుడు, సంగీతం సాహిత్యం నృత్యాల మేళవింపుతో హరికథ ప్రక్రియను సృజించి హరికథా పితామహుడు అను బిరుదుతో ప్రఖ్యాతగచారన్నారు. విద్యార్థులకు పద్యాలను హరికథతో ఇనుమడించి భోదించిన ఆర్.బి.రామనాయుడును సన్మానించడం అతని సేవలను గుర్తించడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాలుగు గ్రామాల్లో అన్న సమారాధన

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని నాలుగు గ్రామాల్లో వినాయక చతుర్దశి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో వేలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. ఆదివారం వేపాడ, చామలాపల్లి,చిన దుంగాడ, అరిగి పాలెం గ్రామాల్లో గణపతి మహోత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధనలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.